సుడిగుండంలో ఇరుక్కొని ముగ్గురు యువకుల మృతి

ప్రజాశక్తి- పులివెందుల రూరల్ (కడప జిల్లా)

నీటికుంటలోని సుడిగుండంలో చిక్కుకొని ముగ్గురు యువకులు మృతి చెందారు. వారిలో ఇద్దరు అన్నదమ్ములు ఉన్నారు. కడప జిల్లా పులివెందుల మండలంలో బుధవారం చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... ప్రొద్దుటూరు మోడంపల్లెకు చెందిన తెల్లవాయువుల సంజీవ్‌కుమార్ (30), ఆయన సోదరుడు బాలశేఖర్ (19), టాటా వాహనం డ్రైవర్ నాని (21) కలిసి నామాలగుండు సిద్ధలింగేశ్వరస్వామి ఆలయం సమీపంలోని నీటి కుంటలో ఈత కోసం దిగారు. ఈ కుంటలోని సుడిగుండంలో చిక్కుకుపోయారు. కుంట వద్ద వీరు చెప్పులు ఉండడంతో అనుమానం వచ్చి ఈతగాళ్ల సాయంతో పోలీసులు ఈ కుంటలో వెతికించారు. దీంతో, వారి మీతదేహాలు బయటపడ్డాయి. సంజీవ్ కుమార్‌కు మూడు నెలల కిందట వివాహమైంది. ఈ నీటికుంటను మూసివేయాలని, ఇక్కడ ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను స్థానికులు కోరుతున్నారు.

గురుకుల విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - ఎచ్చెర్ల (శ్రీకాకుళం జిల్లా)

సుజాత (ఫైల్)

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలంలోని బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థిని బుధవారం బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల ప్రకారం... ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపిసి చదవుతున్న స్థానిక మండలంలోని జరజాంకు చెందిన బోనెల సుజాత (16) పోలీస్ క్వార్టర్స్ వద్ద జెడ్‌పి హై స్కూల్‌లో పదో తరగతి వరకు తెలుగు మాధ్యమంలో చదువుకుంది. అంబేద్కర్ గురుకులంలో ఇంటర్‌లో ఆంగ్ల మాధ్యమంలో చేరింది. ఈ కారణంగా సుజాత సతమతమయ్యేదని, ఎవరితోనూ కలవకుండా ఒంటరిగా ఉండేదని ప్రిన్సిపల్ పి.నిర్మల చెప్తున్నారు. బుధవారం క్లాసులకు హాజరైన సుజాత విరామ సమయంలో వసతిగృహానికి వెళ్లింది. కొద్దిసేపటి తర్వాత విద్యార్థులు వెళ్లిసరికి తన గదిలో సూజాత ఫ్యాన్‌కు చున్నీతో ఉరి వేసుకొని ఉండడం చూసి ప్రిన్సిపల్‌కు చెప్పారు. ఆమె 108కు, పోలీసులకు, తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సత్యనారాయణ చేరుకుని మృతదేహాన్ని శ్రీకాకుళం రిమ్స్‌కు తరలిస్తుండగా కుటుంబసభ్యులు, గ్రామస్తులు పాఠశాల గేటు వద్ద అడ్డుకున్నారు. మృతికి కారణాలు చెప్పాలని ఆందోళన చేశారు. సిఐ స్వామినాయుడు, తహశీల్దార్ టి.సత్యనారాయణ నచ్చజెప్పేందుకు ప్రయత్నించినా వినిపించుకోలేదు. డిఎస్‌పి మహేంద్ర, ఆర్‌డిఒ బి.శాంతి ఘటనా స్థలానికి చేరుకొని విద్యార్థిని మృతిపై విచారణ చేస్తామని, మృతికి ఎవరైనా కారణమైతే వారిని చట్టపరంగా శిక్షిస్తామని భరోసా ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

సర్కారు బడుల్లో తగ్గిన అడ్మిషన్లు

- 2లక్షల మంది విద్యార్థులను తరిమేసిన నూతన విద్యావిధానం
- విద్యాశాఖ మంత్రి ఇలాకాలో ఆచూకీ దొరకని 14 వేల అడ్మిషన్లు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

విజయనగరం జిల్లా వేపాడ మండలం జాకేరు గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థి గుమ్మాల సాగర్ తొలి నుంచీ స్థానిక యుపి స్కూల్లో చదువుతున్నాడు. నూతన విద్యావిధానంలో భాగంగా ఈ బడిలోని 6, 7 తరగతులను మూడు కిలోమీటర్ల దూరంలోగల సోంపురం జిల్లా పరిషత్తు పాఠశాలలో విలీనం చేశారు. చెరువులు, వాగులు దాటుకుంటూ కాలినడకన అభద్రత నడుమ వెళ్లాల్సి రావడంతో తల్లిదండ్రులు అక్కడికి పంపేందుకు సాహసించలేదు. విశాఖపట్నంలో తమ బంధువుల ఇంట్లో ఉంచి అక్కడికి సమీపంలోని ఓ ప్రైవేటు స్కూళ్లో చేర్పించారు.

ఇది కేవలం సాగర్ పరిస్థితి మాత్రమే కాదు. ఇదే పాఠశాలలో మొత్తం 17 మంది విద్యార్థులను సోంపురం జెడ్‌పి ఉన్నత పాఠశాలకు అప్పగించగా గుమ్మాల శేఖర్, గుమ్మాల సాయికుమార్, సింధు, వారాది వెంకటలక్ష్మి, అక్షర, అశ్విత సహా మొత్తం తొమ్మిది ప్రైవేటు పాఠశాలల్లో చేరారు.

ఇదే మండలం వల్లంపూడి ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతులను వేపాడ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం విలీనం చేసింది. దీంతో, ఈ మూడు తరగతులకు చెందిన 40 మంది విద్యార్థుల్లో 15 మంది టిసిలు తీసుకుని వేపాడ, ఎస్.కోటలోని వివిధ ప్రైవేటు పాఠశాలల్లో చేరారు. విజయనగరం ఉమ్మడి జిల్లాలోని ప్రతి విలీన పాఠశాలలోనూ విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లకు తరలిపోవడం లేదా బడిలో చేరకపోవడం వంటి పరిస్థితులు ఉన్నాయి. నూతన విద్యావిధానంలో భాగంగా గతేడాది 140 ప్రాథమిక పాఠశాలలు, ఈ ఏడాది 225 ప్రాథమిక, యుపి పాఠశాలలను ప్రభుత్వం విలీనం చేసింది. దీంతో, జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్కూళ్లలో అడ్మిషన్ల సంఖ్య దాదాపు 20 వేల వరకూ తగ్గింది. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 2.50 లక్షల అడ్మిషన్లు తగ్గాయని అంచనా. 2021-22 విద్యాసంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 3,04,939 అడ్మిషన్లు నమోదు కాగా, ప్రస్తుత విద్యాసంవత్సరంలో 2,85,648 నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే 19,291 అడ్మిషన్లు తగ్గాయి. ఇందులో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సొంత జిల్లా విజయనగరంలో సుమారు 14 వేల మంది విద్యార్థులు ఏయే పాఠశాలల్లో చేరారన్నది విద్యా శాఖకు లెక్కలు దొరడం లేదు. దీంతో, ఇవన్నీ డ్రాప్ బాక్సులో ఉన్నట్టుగా గుర్తించామని అధికారులు చెబుతున్నారు. మరోవైపు విద్యాసంవత్సరం త్రైమాసిక సంవత్సరం ముగింపు దశకు వస్తున్న దృష్ట్యా వీరంతా బడికి దూరమయ్యారన్న అనుమానాలు కలుగుతున్నాయి. తగ్గిన అడ్మిషన్లలో తరగతుల వారీగా పరిశీలిస్తే విలీన తరగతులకే పరిమితం కాకుండా అన్ని తరగతుల్లోనూ ఈ ప్రభావం కనిపిస్తోంది. ముఖ్యంగా ఈ ఏడాది జారీ చేసిన జిఒ నెంబర్ 117 వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తి 1:20 నుంచి 1:30కు పెరగడం, ప్రతి పాఠశాలలోనూ ఇద్దరు ఉపాధ్యాయులు ఉండాలన్న నిబంధనకు పాతర వేయడం, వ్యాయామ విద్యకు మంగళం పాడడం, వందలాది సబ్జెక్టు టీచర్ పోస్టులకు ఎసరు పెట్టడం వంటి కారణాల వల్ల తల్లిదండ్రులు తమ పిల్లల్ని సర్కారు స్కూళ్లకు పంపడం లేదు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఒకటో తరగతిలో 3,847, రెండులో 5,550, మూడులో 3,761, నాలుగులో 66, ఐదులో 1,597, ఆరులో 924, ఏడులో 251, ఎనిమిదిలో 1,813, తొమ్మిదో 697, పదో తరగతిలో 779 అడ్మిషన్లు తగ్గాయి. ఈ పరిస్థితి అన్ని మండలాల్లోనూ ఉంది. నూతన విద్యావిధానం అమలు చేసిన రెండో సంవత్సరంలోనే ప్రభుత్వ స్కూళ్లలో ఇంతలా అడ్మిషన్లు తగ్గాయంటే, భవిష్యత్తులో పోస్టులు తగ్గడం, భర్తీ చేయకపోవడం తదితర ప్రతికూల విధానాల వల్ల పరిస్థితి ఎలా మారబోతుందోనని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మేధావులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇంటింటి సర్వే చేస్తున్నాం

ఈ ఏడాది జిల్లాలోని ప్రభుత్వ స్కూళ్లలో 19 వేలకుపైబడి అడ్మిషన్లు తగ్గాయి. ముఖ్యంగా విలీన తరగతులైన 3, 4, 5, 6, 7వ తరగతుల విద్యార్థులు ఎక్కువమంది టిసిలు తీసుకున్నారు. వారిలో సుమారు 14 వేల మంది ఇప్పటి వరకు ఏ స్కూల్లోనూ జాయిన్ కాలేదు. దీంతో, వీరంతా డ్రాప్ బాక్సులో ఉన్నట్టు లెక్క. ప్రస్తుతం వీరిని గుర్తించేందుకు ఇంటింటి సర్వే చేస్తున్నాం. ఈ నెలాఖరు నాటికి వారు ప్రైవేటు స్కూళ్లలోనైనా చేరారా? లేక బడి మానేశారా? అన్నది తేలుతుంది.

- వెంకటేశ్వరరావు,
విజయనగరం జిల్లా విద్యాశాఖ అధికారి

ధర్నా చేస్తున్న నాయకులు, రైతులు

సాగు రైతులకు పట్టాలివ్వాలని ధర్నా

ప్రజాశక్తి - ఎచ్చెర్ల (శ్రీకాకుళం)

శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం చిలకపాలెంలోని నారాయణపురం భూములను సాగు చేస్తున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని, క్వారీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపురం భూ సాగుదారుల పోరాట కమిటీ ఆధ్వర్యాన తహశీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, కార్యదర్శివర్గ సభ్యులు భవిరి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. చిలకపాలెంలోని ఎస్‌సి, బిసిలకు చెందిన సుమారు 200 మంది పేద రైతులు నారాయణపురం రెవెన్యూ పరిధిలోని 171 ఎకరాల్లో భూములను తరతరాలుగా సాగు చేసుకుని జీవిస్తున్నారని తెలిపారు. 2014 వరకు రైతుల పేర్లు అడంగల్‌లో సాగుదారులుగా నమోదై ఉండేదన్నారు. శ్రీకాకుళానికి చెందిన ల్యాండ్ మాఫియా బ్రోకర్లు ఆ భూములు అమ్మాలని రైతులపై ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. భూములు అమ్మకపోవడం వల్ల అడంగల్‌లో రైతుల పేర్లను తొలగించేశారని పేర్కొన్నారు. ఈ భూములు రైతులవి కావంటూ రియల్ ఎస్టేట్ బ్రోకర్లు కోర్టుకు వెళ్లారని, ఆ భూమిపై హక్కులు వారికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు. రైతుల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ అండతో పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించి స్వాధీనం చేసుకున్నారని, అడ్డుకున్న వారిపై కేసులు పెట్టి అరెస్టులు చేయించారని విమర్శించారు. రైతుల భూముల్లో క్వారీకి అనుమతులు తీసుకొచ్చి తవ్వేస్తున్నారని తెలిపారు. క్వారీకి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐద్వా, రైతు, కౌలు రైతు సంఘం, సిఐటియు, నారాయణపురం భూ సాగుదారుల పోరాట కమిటీ నాయకులు పాల్గొన్నారు.

ప్రముఖ పారిశ్రామిక వేత్త మద్ది లక్ష్మయ్య కన్నుమూత

- పసుమర్రులో ముగిసిన అంత్యక్రియలు
- పలువురి నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట (పల్నాడు జిల్లా)



ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎంఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అధినేత మద్ది లక్ష్మయ్య (96)కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య సీతాదేవి, కుమారులు వెంకటేశ్వరరావు, రమేష్, కుమార్తె అరుణ ఉన్నారు. ఆయన స్వగ్రామం పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం పసుమర్రు గ్రామానికి భౌతికకాయాన్ని తీసుకువచ్చారు. సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు.

మద్ది లక్ష్మయ్య పొగాకు ఉత్పత్తి, ఎగుమతి రంగంలో ప్రపంచవ్యాప్తంగా పేరు గడించారు. పొగాకు మార్కెటింగ్, ప్యాకేజింగ్, గొడౌన్లు, ఐటి, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర రంగాల్లో ఎంఎల్ గ్రూపును విస్తరించి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు సేవలందిస్తున్నారు. ఎంఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రధాన కార్యాలయాన్ని మొదట నాదెండ్ల మండలం గణపవరంలో ఏర్పాటు చేశారు. ఈ కంపెనీకి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో బ్రాంచ్‌లున్నాయి. మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ రోశయ్యకు మద్ది లక్ష్మయ్య సమీప బంధువు. 2004 ఎన్నికల్లో నరసరావుపేట నుంచి టిడిపి ఎంపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. లక్ష్మయ్య మృతికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని, మాజీ మంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు, పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.

తొలగించిన వారికీ 'నేతన్న నేస్తం' వర్తింపచేయాలి

- చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు)

లబ్ధిదారులైన చేనేత కార్మికుల పేర్లు తొలగించారని, గురువారం విడుదల చేసే వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం జాబితాలో ఆ పేర్లను జతచేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ ఓ ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సొసైటీ నుంచి నూలు కొనుగోలు చేసిన బిల్లులను సచివాలయాల్లో ఇచ్చినప్పటికీ వాటిని సర్వర్‌లో నమోదు చేయకపోవడంతో కొంతమంది పేర్లను తొలగించారని పేర్కొన్నారు. సచివాలయ అధికారులు చేసిన పొరపాటుకు కార్మికులకు అన్యాయం చేయడం తగదని తెలిపారు. గత మూడు సంవత్సరాల నుంచి నేతన్న నేస్తం పథకాన్ని పొందుతున్న లబ్ధిదారులను ప్రామాణికంగా తీసుకుని అందరికీ పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

పన్ను కట్టలేదని అపార్టుమెంటు ముందు చెత్త

- కార్పొరేషన్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్


చెత్త పన్ను కట్టలేదని అమృత అపార్టుమెంట్ వద్ద కార్పొరేషన్ సిబ్బంది వేసిన చెత్త

విజయనగరంలో నగరపాలక సంస్థ సిబ్బంది అత్యుత్సాహం ప్రదర్శించారు. పన్ను కట్టలేదని బయట డస్ట్‌బిన్‌లో వేసిన చెత్తను శానిటేషన్ సిబ్బంది బుధవారం అపార్ట్‌మెంట్ వద్ద వేశారు. ఇదేమని ప్రశ్నించిన అపార్ట్‌మెంట్ అసోసియేషన్ కార్యదర్శి యుఎస్ రవికుమార్‌తో శానిటేషన్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగి మణికంఠ వాగ్వాదానికి దిగారు. ఫొటోలు తీస్తున్న రవికుమార్ మొబైల్‌ను మణికంఠ అనే సచివాలయ ఉద్యోగి నేలకేసి కొట్టాడు. విషయం తెలుసుకున్న పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు అపార్ట్‌మెంట్ వాసులతో కలిసి ధర్నా నిర్వహించారు. చెత్త పన్ను చెల్లించకపోతే ప్రజలపై భౌతిక దాడులు చేస్తారా? అంటూ నిలదీశారు. పిపిఎస్ఎస్ నాయకులు టివి రమణ మాట్లాడుతూ చెత్త పన్ను కట్టలేదని ఇంట్లో చెత్త వేసే అధికారం ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు చెత్త పన్ను బలవంతం కాదని ప్రకటిస్తుంటే మరోవైపు శానిటేషన్ సిబ్బంది అత్యుత్సాహం చూపించి చెత్తను అపార్ట్‌మెంట్‌లో వేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. వెంటనే చెత్తను తొలగించే చర్యలు చేపట్టకపోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

కార్మిక చట్టాల మార్పే ప్రధాన అజెండా

- నేడు, రేపు తిరుపతిలో కార్మికశాఖ జాతీయ సదస్సు
- అడ్డుకునేందుకు సిద్ధమవుతున్న కార్మికసంఘాలు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, విశాఖ కలెక్టరేట్



విశాఖ పోర్టు సీ హార్స్ జంక్షన్ వద్ద నిరసన తెలుపుతున్న కార్మికులు

కార్మిక చట్టాల మార్పే ప్రధాన అజెండాగా 25, 26 తేదీల్లో (గురు, శుక్రవారాల్లో) జరగనున్న కార్మిక శాఖ జాతీయ సదస్సుకు తిరుపతి తాజ్ హోటల్ వేదిక కానుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల కార్మిక శాఖ మంత్రులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, అధికారులు మొత్తం 90 మందికి పైగా ఈ సదస్సుకు హాజరుకానున్నారు. గురువారం సాయంత్రం ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సదస్సునుద్దేశించి ప్రసంగించనున్నారు. కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా ఈ జాతీయ సదస్సులో నిర్ణయం చేయనున్నడంతో ఈ సదస్సును ప్రతిఘటించాలని కేంద్ర కార్మిక సంఘాలు ఇప్పటికే పిలుపునిచ్చాయి. జాతీయ సదస్సుకు ఎటువంటి ఆటంకం కలిగించరాదని ఇప్పటికే కార్మిక సంఘాల నాయకులకు పోలీసులు హెచ్చరిక నోటీసులను జారీ చేశారు. నిరసన తెలిపేందుకు అవకాశం ఇవ్వాలని తిరుపతి ఎస్‌పి పరమేశ్వరరెడ్డికి కార్మిక సంఘాల నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సదస్సును వ్యతిరేకిస్తూ విశాఖపట్నం పోర్టు అఖిలపక్ష కార్మిక సంఘాలు ఆధ్వర్యాన సి హార్స్ జంక్షన్ వద్ద నిరసన తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం బలవంతంగా అమలు చేయాలని ప్రయత్నిస్తోందని యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ తెలిపారు.లేబర్ కోడ్‌లు అమలైతే కార్మికుల హక్కులు నిర్వీర్యమవుతాయని తెలిపారు.

కార్మిక చట్టాలను హరించే యత్నం : మధు

కేంద్ర ప్రభుత్వ కుట్రకు రాష్ట్రంలోని వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం వంతపాడటం శోచనీయమని సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంపి పి.మధు తెలిపారు. తిరుపతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం హరించే ప్రయత్నం చేస్తోందన్నారు. విద్యుత్ సవరణ బిల్లును కేంద్రం ప్రభుత్వం పార్లమెంట్‌లో పెట్టిందని, ఈ బిల్లును ఎన్‌డిఎ భాగస్వామ్య పార్టీలు తప్ప మిగతా పార్టీలన్నీ వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు.

రూపాయి పెట్టుబడికి.. రూ.2,021 అప్పు

హైదరాబాద్ : భారత దేశంలో ఓ వ్యక్తి వద్ద ఒక్క రూపాయి ఆస్తి ఉంటే.. అర్ధ రూపాయి అప్పు పుట్టడమే కష్టం. మరీ మంచి వాడు అయితే రూ.10 అప్పు పుట్టచ్చేమో.. ఒక వ్యక్తి రూపాయి పెట్టుబడికి మరో రూ.2,000 పైగా అప్పు దొరకడాన్ని ఎవరూ ఊహించలేరు. కానీ.. గౌతమ్ అదానీ కంపెనీలకు మాత్రం ఇది సాధ్యమవుతోంది. బ్లూమ్‌బర్గ్ తాజా రిపోర్ట్‌లో ఈ విషయం వెల్లడయ్యింది.ఓడ రేవులు, విమానాశ్రయాలు, విద్యుత్, సిమెంట్ తదితర అన్ని రంగాల్లో రాకెట్ వేగంతో వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తోన్న అదానీ గ్రూపు కంపెనీల్లో డొల్లతనం, బలహీనతలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. గౌతమ్ అదానీ ఏడు లిస్టెడ్ కంపెనీల్లో ఒకటయిన అదానీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ అప్పుల నిష్పత్తి బుడగ పేలొచ్చని బుధవారం బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో విశ్లేషించింది. అదానీ కంపెనీ అప్పులు ప్రమాదకర స్థాయికి చేరాయని ఇంతక్రితం రోజు ఫిచ్ రేటింగ్స్ అనుబంధ సంస్థ క్రెడిట్ సైట్స్ హెచ్చరించిన విషయం తెలిసిందే. బ్లూమ్‌బర్గ్ తాజా రిపోర్ట్ ప్రకారం.. అదానీ గ్రీన్ ఎనర్జీ రుణాలలు - ఈక్విటీ నిష్పత్తి ఆసియాలోనే అత్యంత పేలవంగా ఉంది. అపారకుబేరుడు అదానీకి చెందిన ఈ కంపెనీ ఆసియాలోనే అత్యంత పేలవ పరపతిని కలిగి ఉంది.

"గుజరాత్ కేంద్రంగా పని చేస్తోన్న అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీ రుణాలు- ఈక్విటీ నిష్పత్తి 2,021 శాతంగా ఉంది. అంటే రూ.1 ఈక్విటీ విలువపై రూ.2,021 మొత్తాన్ని అప్పుగా పొందుతున్నారు. ఆసియాలోనే 892 లిస్టెడ్ కంపెనీల రుణ పరపతి విశ్లేషణలో అదానీ గ్రీన్ ఎనర్జీ రెండో అతిపెద్ద పేలవ కంపెనీగా ఉంది. ఇటీవల పునరుత్పాదన ఇంధన రంగంలో 70 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.5.60 లక్షల కోట్లు) పెట్టుబడులు పెడుతున్నట్లు అదానీ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ కుబేరుడి వ్యాపారాల వేగమైన వృద్ధి ప్రణాళికలు ఆందోళనకరంగా ఉన్నాయి." అని బ్లూమ్‌బర్గ్ తెలిపింది.

ఇప్పటికే ఈ కంపెనీ 2022 మార్చి ముగింపు నాటికి రూ.43,500 కోట్ల అప్పుల్లో ఉంది. ఇంతక్రితం ఏడాది రూ.19,700 కోట్ల అప్పులతో పోల్చితే 119 శాతం పెరుగుదల నమోదయ్యింది. తాజాగా ఈ రంగంలో రూ.5.60 లక్షల కోట్ల పెట్టుబడులను ప్రకటించింది. ఇప్పటికే భారీ అప్పుల్లో ఉన్న ఈ కంపెనీ కొత్త రుణాల వెతుకులాటలో ఉంది. రుణ నిధులతోనే అదానీ గ్రూపు వేగంగా పెరుగుతోందని బ్లూమ్‌బర్గ్ ఇంటిలిజెన్సీ అనలిస్ట్ షరోన్ చెన్ గత నెలలో పేర్కొన్న విషయం తెలిసిందే. మూడో వ్యక్తి ఇచ్చిన అప్పులతోనే పెట్టుబడులు పెడుతోందన్నారు.

భారీగా అప్పులు తెచ్చి కొత్త వ్యాపారాల్లో దూకుడుగా పెట్టుబడులు పెడుతోన్న గౌతమ్ అదానీ ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా మారే అవకాశాలు లేకపోలేదని ఫిచ్ గ్రూపునకు చెందిన క్రెడిట్ సైట్స్ మంగళవారం ఓ రిపోర్ట్‌లో విశ్లేషించిన విషయం తెలిసిందే. అప్పులతో ఆ సంస్థ రుణ ప్రమాణాలు, కొలమానాలు, నగదు ప్రవాహం (క్యాష్ ఫ్లో) అంశాలు ఒత్తిడికి గురైతున్నాయని పేర్కొంది. ఒక వేళ ఇదే విధానం కొనసాగితే.. పరిస్థితి చేజారి పోవచ్చని.. ముస్ముందు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని పేర్కొంది. బ్యాంక్‌లతోనూ బలమైన సంబంధాలు కలిగి ఉందని ఈ నివేదికలో పేర్కొంది. మోడీ ప్రభుత్వంతో అదానీ బలమైన సంబంధాలు కలిగి ఉండటంతో పాలసీ విధానాల్లోనూ లబ్ధి పొందుతున్నారని గుర్తు చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ హెల్త్ & మున్సిపల్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నెం.26 మరియు 27/సిఐఐపి/డిబి/టిఓ/2022, **తేది: 22.08.2022**
నెల్లూరు జిల్లాలోని నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో 2 సిసి రోడ్లు వేయడం కోసం ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్‌ఫారం కింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. అంచనా విలువ: రూ. 63,50,000/-. బిడ్ డాక్యుమెంట్లు డౌన్‌లోడ్ చేసుకోడానికి ప్రారంభ తేది: 25.08.2022 ఉ.10గం. నుండి. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ https://tender.apeprocurement.gov.in లో చూడండి.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు పబ్లిక్ హెల్త్ స్పెషల్ డివిజన్, నెల్లూరు.
DIPRNo.5666/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
నెల్లూరు డివిజన్
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థ)
1వ అంతస్తు, సిఎమ్ఎస్ భవనం, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కాంపౌండ్, నెల్లూరు. ఫాక్స్ మరియు ఫోన్: 08961-2314616-- ఇ మెయిల్ ఐడి: eeapmsidcnlr@gmail.com
టెండర్ నోటీసు నెం.01/ఇఇఎపిఎమ్ఎస్ఐడిసి/ఎన్ఎల్ఆర్/2022-23, తేది: 22.08.2022
సుమారు ఐదు (5) సంఖ్యల పనులకు ఇ-ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారం ద్వారా టెండర్లను ఆహ్వానించడమైనది. ఈ పనులకు అంచనా విలువ: రూ. 190.00 లక్షలు ఇతర వివరాలకు https://tender.apeprocurement.gov.in ద్వారా సెలెక్టింగ్ Circle/division' వంటి క్యాటగిరీ 'EE APMSIDC-DIVISION NELLORE' మరియు 'డిపార్ట్‌మెంట్' వంటి కేటగిరి 'APMSIDC'
DIPRNo.1228PP/CL/ADVT/1/1/2021-22 సం/- కార్యనిర్వాహక ఇంజనీరు.

POONAWALLA HOUSING FINANCE
Apna Ghar, Apni Pehchan

పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)
రిజిస్టర్ ఆఫీస్: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, ఎస్ఆర్. నెం. 79/1, గోర్పాడి, ముందవ రోడ్డు, పూణె-411036.
బ్రాంచ్ అడ్రస్: ఫ్లాట్ నెం.301 మరియు 302, మందన టవర్స్, 3వ అంతస్తు, అమీర్‌పేట, హైదరాబాద్-500016.

ఇ-వేలం విక్రయ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూర్డ్ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) కింద సురక్షిత స్థిరాస్తి యొక్క విక్రయం.
రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజలు పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేర్కొనబడింది)కు కింద పేర్కొన్న ఆస్తులను తనఖా పెట్టినట్టు నోటీసు ఇవ్వబడినవి. చట్టంలోని సెక్షన్ 13 (4)/ సెక్షన్ 14 ప్రకారం కంపెనీకి చెందిన సంబంధిత అధీకృత అధికారి స్వాధీనం చేసుకున్నారు. వర్తించే వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులు మొదలైన వాటితో కంపెనీ యొక్క బకాయిల రివకరీ కోసం దిగువ పేర్కొన్న నిబంధనల ప్రకారం ఇ-వేలం ద్వారా విక్రయించబడుతుంది.
సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) యొక్క రూల్స్ (ఇకపై "చట్టం"గా సూచిస్తారు) రూల్ 8 మరియు 9 కింద "ఎక్కడ ఉందో అలాగే" "అక్కడ ఏమైనా" మరియు "రీకోర్స్ బేసిస్ లేకుండా" వివరించిన ఆస్తి విక్రయించబడుతుంది.
విక్రయం యొక్క వివరమైన షరతులు మరియు నియమాల కోసం దయచేసి పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో అందించిన లింక్‌ని చూడండి/ సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ ఐ.ఇ. www.poonawallahousing.com

వ్యక్తిగత నంబర్. కస్టమర్ పేరు (ఎ)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి మొత్తం (బి)	స్వాధీనతా స్వభావం (సి)	ఆస్తి యొక్క వివరణ (డి)	రిజర్వు ధర (ఇ)	ఇఎమ్‌డి (ఆర్‌పి యొక్క 10శాతం) (ఎఫ్)	ఇఎమ్‌డి సమర్పణ తేది (జి)	ఇంక్రిమెంటల్ బిడ్ (హెచ్)	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం (ఐ)	వేలం యొక్క తేది మరియు సమయం (జె)	తెలిసిన భారాలు/కోర్టు కేసులు ఏవైనా ఉంటే (కె)
Loan no. HM/0053/H/16/100065 కందుల ఈశ్వర చంద్ర విజయ్ కుమార్ (రుణగ్రహీత), కందుల అరుణ కుమారి (సహ రుణగ్రహీత)	నోటీసు తేది: 10/09/2019 రూ, 14,03,212/- (పద్నాలుగు లక్షల మూడు వేల రెండు వందల పన్నెండు రూపాయలు మాత్రమే) 07/09/2019 నాటికి 13.30 శాతం వార్షిక వడ్డీతో సహా చెల్లించాలి.	భౌతిక	తనఖా ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ యొక్క ఫ్లాట్ నెం. 1324, టిపి నెం. 161/2016/జి శ్రీనిధి సిటీ, ఆర్.ఎస్.నెం. 13/2, ఆర్ ఎస్ నెం. 1పి, రాజుపాలెం గ్రామం, వెంకటగిరి పాలెం పంచాయతీ, ఓజిలి మండలం, నాయుడు పేట, నెల్లూరు పిన్-524402	రూ. 16,48,485.88/- (పదహారు లక్షల నలభై ఎనిమిది వేల నాలుగు వందల ఎనభై ఐదు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రమే)	రూ. 1,64,848/- (ఒక లక్షా అరవై నాలుగు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)	12/09/2022 2 Before 5 PM	10,000/-	06/09/2022 (11AM – 4PM)	13/09/2022 (11 AM-2PM)	NIL

తదుపరి వివరాలు మరియు ప్రశ్నల కోసం అధీకృత అధికారిని సంప్రదించండి, పేరు : శ్రీ. ఇక్బాల్ అలాం (మొబైల్ : 9958195453)
వేలంలో ఉంచబడిన ఆస్తులు మరియు శాఖను సందర్శించాలని మరియు ఛార్జీలు, భారాలకు సంబంధించి అవసరమైన సమాచారాన్ని పొందాలని ఉద్దేశించిన బిడ్డర్లు సూచించబడతారు. కొనుగోలు దారు తన స్వంత విచారణ చేసి అదనపు ఛార్జీలు, భారాలు మరియు ఏవైనా మూడవ పక్ష ప్రయోజనాలను నిర్ధారించుకోవాలి మరియు అన్ని అంశాలలో తనను తాను/ఆమెను/దానిని సంతృప్తి పరచుకోవాలి. ఆస్తి పన్నులు, విద్యుత్ బకాయిలు మరియు ఏదైనా ఇతర బకాయిలు వంటి అన్ని చట్టబద్ధమైన బకాయిలు, ఆస్తికి జోడించబడి ఉంటే వాటిని విజయవంతమైన బిడ్డర్ (లు)/కాబోయే కొనుగోలుదారు(లు) నిర్ధారించి చెల్లించాలి. బిడ్డర్ (లు)/ కాబోయే కొనుగోలుదారు(లు) బిడ్‌లను సమర్పించే ముందు, పైన పేర్కొన్న వాటికి సంబంధించి మరియు పైన పేర్కొన్న ఆస్తి/ఆస్తులకు సంబంధించిన ఇతర సంబంధిత వివరాలకు సంబంధించి తనను తాను/ఆమెను/దానిని తాను స్వంత ఆసక్తితో సంతృప్తి చెందాలని అభ్యర్థించారు. ఆసక్తి గల బిడ్డర్లు తమను తాము పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి మరియు లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను చాలా ముందుగానే పొందాలి, ఇది వేలం సర్వీస్ (ప్రొవైడర్ నుండి ఇ-బిడ్డింగ్‌కు తప్పనిసరి) మెసెర్స్. నెక్సెన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్-203, 2వ అంతస్తు, శ్రీ శ్యాం పాలెస్, సెక్టార్: 4మరియు5 క్రోస్సింగ్, రైల్వే రోడ్డు, గురుగ్రాం-122 006 (సంప్రదించాల్సిన నెం. +91 93100 29933/+91 98100 29926/+91 124 4 233 933) సంప్రదించాల్సిన క్లయింట్ సర్వీస్ డెలివరీ (సిఎస్‌డి) సెల్ నెం. (ఎమ్) +91 93100 29933/+91 93100 29933/+91 98100 29926 (టిఇఎల్) +91 124 4 233 933. ఇ మెయిల్ ఐడి: CSD@DisposalHub.com కాబోయే బిడ్డర్లు వారి నుండి మాత్రమే ఇ-వేలంపై ఆన్‌లైన్ శిక్షణను పొందవచ్చని దయచేసి గమనించండి. ఉద్దేశించిన కొనుగోలుదారు/బిడ్డరు "పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" ఖాతాలో ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్/డిడి ద్వారా ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (ఇఎమ్‌డి) మొత్తాన్ని సమర్పించవలసి ఉంటుంది, బ్యాంక్-ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్. ఎకౌంట్ నెం. 000651000460 మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్-ఐసిఐసి0000006, 20, ఆర్.ఎన్. ముఖర్జీ రోడ్డు-కోల్‌కత్తా-700001, 12/09/2022న లేదా అంతకు ముందు ఏదైనా జాతీయం చేయబడిన లేదా షెడ్యూల్ చేయబడిన బ్యాంక్‌లో డ్రా చేసి, వారి పేరును https://DiposalHub.com లో నమోదు చేసుకోండి మరియు వినియోగదారు ఐడి మరియు పాస్‌వర్డ్‌ను ఉచితంగా పొందండి మరియు సేవ ప్రదాత నుండి ఇ-వేలంలో శిక్షణ పొందండి. వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునన తర్వాత, కొనుగోలుదారు/బిడ్ దారు కింద పత్రాల కాపీలను అప్‌లోడ్ చేసి, ఇ-మెయిల్ చేసి, స్వీయ ధృవీకరించిన హార్డ్ కాపీని పంపాలి. (పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంబంధిత మేనేజర్) శ్రీ. సెంథిల్ కుమార్ ఎఫ్, చిరునామా: యూనిట్ యొక్క శాఖ: ఫ్లాట్ నెం.301 మరియు 302, మందన టవర్స్, 3వ అంతస్తు, అమీర్‌పేట, హైదరాబాద్-500016. మొబైల్ నెం. 9597381156, ఇ మెయిల్ ఐడి: senthilkumar.f@ponawallahousing.com

తేది: 25.08.2022
ప్రదేశం: నెల్లూరు.
సం/- అధీకృత అధికారి
పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేర్కొనబడింది)

పోలీసుల వేధింపులతో జవాన్ ఆత్మ'హత్య'?

చినగంజాంలో ఉద్రిక్తత



పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న మృతుని బంధువులు, గ్రామస్తులు

ప్రజాశక్తి-బాపట్ల ప్రతినిధి

మూడ్రోజుల క్రితం ఉరేసుకొని ఆత్మహ్యత చేసుకున్న జమ్మూలోని ఆర్మీ జవాన్ అక్కల సూర్యప్రకాష్‌రెడ్డి మృతదేహాన్ని బుధవారం ఆయన స్వగ్రామమైన బాపట్ల జిల్లా చినగంజాం మండలం మూలగానివారిపాలెంకు తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో చినగంజాంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన కథనం మేరకు... సూర్యప్రకాష్‌రెడ్డి ప్రేమించిన యువతితోనే జవాన్ తనను వేధిస్తున్నాడని చినగంజాం పోలీస్‌స్టేషన్‌లో యువతి కుటుంబ సభ్యులు తప్పుడు ఫిర్యాదు చేయించారు. సూర్యక్రాష్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేసి వేధించడంతో ఈ నెల 21న ఆర్మీ క్యాంపులోఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. మృతదేహాన్ని చినగంజాంకు తీసుకువచ్చిన నేపథ్యంలో ఆయన మృతికి కారుకులైన వారిపై కేసు నమోదు చేయాలని పోలీస్‌స్టేషన్ వద్ద మృతుని బంధువులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. 216 జాతీయ రహదారిపై మతదేహంతో రాస్తారోకో చేశారు. బాపట్ల జిల్లా అడిషనల్ ఎస్‌పి మహేష్ అందోళనకారులతో చర్చలు జరిపారు. అనంతరం యువతి కుటుంబసభ్యులపై కేసు నమోదు చేశారు. సిఐపై విచారణ చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. జవాన్ మృతిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు డిజిపి కె రాజేంద్రనాథ్‌రెడ్డికి లేఖ రాశారు.

జగ్జీవన్ ఉచిత విద్యుత్‌ను కొనసాగించండి : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో దళిత,గిరిజనులకు అమలవుతున్న జగ్జీవన్ ఉచిత విద్యుత్ పథకంను కొనసాగించాలని కెవిపిఎస్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుదవారంనాడు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి దళిత, గిరిజనేతర కాలనీల్లోని వారికి ఉచిత విద్యుత్ వర్తించదని మూడు విద్యుత్ పంపిణీ సంస్థల సిఎండిలు ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్ర ఇందనశాఖ కార్యదర్శి విజయానంద్‌కు వినతి పత్రం అందజేశారు.

సెప్టెంబరు 22 నుంచి మహాలయ అమావాస్య టూరిజం రైలు యాత్ర

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజరు వి.రాంబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

భారతీయ రైల్వే , ఉల్ రైల్ (పిపిపిమోడ్) సంయుక్తంగా మహాలయ అమావాస్య టూరిజం రైలు యాత్ర ప్రత్యేక రైలును సెప్టెంబరు 22న మధురై నుంచి ప్రారంభిస్తున్నట్లు విజయవాడ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజరు వి.రాంబాబు, ఉల్లా రైలు ప్రొడక్ట్ మేనేజరు విగ్నేష్ పేర్కొన్నారు. విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో బుధవారం మీడియాతో మాట్లాడారు. మహాలయ అమావాస్య టూరిజం రైలు యాత్ర మధురై నుంచి బయలు దేరే రైలుకు నెల్లూరు, ఒంగోలు, విజయవాడ, వరంగల్ బోర్డింగ్ ప్రదేశాలుగా నిర్ణయించామన్నారు. ఈ యాత్ర రైలు 12 రోజుల పాటు కాశీ, గయ, అలహాబాద్, అయోధ్య , నైమిశారణ్యం, ఢిల్లీ, హరిద్వార్, మధుర, ఆగ్రాలో యాత్ర సందర్శన ప్రదేశాలుగా యాత్ర కొనసాగుతుందన్నారు. ఈ ప్రత్యేక ప్యాకేజీతో కూడిన యాత్రకు సంబంధించిన వివరాలకు విజయవాడ 7416718800, హైదరాబాద్ 8754680851 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ సమావేశంలో విజయవాడ డివిజన్ రైల్వే పిఆర్ఓ మంద్రుప్కర్ పాల్గొన్నారు.